# అహం బ్రహ్మ

-ఎస్. మునిసుందరం

( హాల్లో ప్రేక్షకుల గోల. తెర అలాగే ఉంది. ఒక వ్యక్తి తెర ముందుకు వచ్చాడు. అతడా క్లబ్ కార్యదర్శి. అందరికీ నమస్కారాలు చేశాడు. గోల ఆపమన్నట్టు చేతులు పైకెత్తాడు. కొంత శాంతి. )

కార్యదర్శి: లేడీస్ అండ్ జంటిల్‌మెన్!

ఒక ప్రేక్షకుడు: తెలుగులో మాట్లాడు.

మరో ప్రేక్షకుడు: తెలుగువాడు తెలుగులో మాట్లాడడమా? అవమానంరా!

ఇంకో ప్రేక్షకుడు: ఎవడయినా రాసిచ్చాడేమోరా.

ఒక ప్రేక్షకుడు: పెద్దవాళ్ళ బ్రతుకంతే గదరా!

కార్యదర్శి: అయ్యలారా! అమ్మలారా! మన్నించాలి.

ఇంకో ప్రేక్షకుడు: వచ్చాఁడ్రా దారికి.

కార్యదర్శి: ఏమయిందంటే. . .

మరో ప్రేక్షకుడు: అదే వస్తానన్న వాడు ఎగనామం పెట్టే ఉంటాడు.

ఒక ప్రేక్షకుడు: ఏ సినిమా నటో డిన్నర్‌కు పిలిచి ఉంటుంది (ప్రేక్షకులు గొల్లుమన్నారు).

కార్యదర్శి: అయ్యా, మీ రిలా గోల చేస్తే కార్యక్రమం సక్రమంగా జరగదని మాకూ తెలుసు. మా మీద దయ ఉంచి నిశ్శబ్దంగా ఉండాలని ప్రార్థిస్తున్నాం.

ఒక ప్రేక్షకుడు: అరే, ఊరుకోండ్రా. ఆఁ కానివ్వండి.

కార్యదర్శి: (గొంతు సవరించుకొని ) అనివార్య కారణాల వలన ఆహూతులు శ్రీ శ్రీ వరాహావతారంగారు వారి వెరగని వారు ఈ దేశంలోనే ఉండరను కొంటాను—రావడానికి ఇంకొంత ఆలస్యం కావచ్చు. అయితే, మీరిప్పటికే అలిసిపోయి ఉన్నారు కాబట్టి మిమ్మల్నింకా విసిగించడం ఇష్టంలేక వినోద కార్యక్రమం ప్రారంభించా అనుకొంటున్నాము. సావధాన చిత్తులై తిలకించగలరు.

ప్రేక్షకులు: చిత్తం. . . చిత్తం. . .

కార్యదర్శి: మరి, మా జనతా రిక్రియేషన్ క్లబ్ అంటే . . .

ప్రేక్షకులు: వద్దు, వద్దు. మాకు వినోద కార్యక్రమం కావాలి, కావాలి.

కార్యదర్శి: అలాగే. ప్రేక్షకుల కోరికనే మన్నిస్తాం. అవును. ఈ కవిగారెక్కడి కెళ్ళారు? గ్రీన్ రూమ్‌లో లేరు. ( ప్రేక్షకుల్లో ఉన్న కవిని చూచి ) ఏమండోయ్, కవిగారూ! అక్కడ కూర్చుని వేడుక చూస్తున్నారా? బాగుందండీ వరస. రండి, రండి. ప్రదర్శనానికి ముందు మీ రేదో చెప్పా లన్నారుగా? త్వరగా కానియ్యండి. నాటకం ప్రారంభిద్దాం. రండి. ( కవి లేచాడు ).

ఇంకో ప్రేక్షకుడు: ఎవఁడ్రా ఈ కొత్త కవి? పిల్లకవిలా ఉన్నాడు.

మరో ప్రేక్షకుడు: దేశంలో బాబాల్లాగే వీళ్ళ సంఖ్య కూడా పెరిగి పోతాందిరా.

ఇంకో ప్రేక్షకుడు: వీడుకూడా ఏదో రాసేస్తున్నాఁడ్రా ఈ మధ్య.

ఒక ప్రేక్షకుడు: నోరు మూసుకుని వినండ్రా. ఏదో చెబుతున్నాడు.

( ఈ లోపల కవి స్టేజీ మీదికి వెళ్ళి మైక్ ముందు నిలబడ్డాడు. కార్యదర్శి వెళ్ళాడు. )

కవి: నమస్సులు. ఇక్కడ చాలామంది చేరి ఉన్నాం. ఆడ, మగ, పిల్లలు, పెద్దలు అందరం ఉన్నాం. మనం మనుష్యులం. ఒక రకంగా సోషల్ ఏనిమల్స్. కాని, అందరం ఒకటి కాలేం. ఒకే రకంగా బ్రతకలేం. బ్రతకాలంటే ప్రతి మనిషికీ కొన్ని ప్రాథమిక అవసరాలు కావాలి. అవి తిండి, గుడ్డ, ఉండడాని కింత గూడు. ప్రతి మనిషికీ ఇవి అవసరం. ఈ కనీసపు అవసరాలు సక్రమంగా అందితే మనిషి మనిషిగా బ్రతకడానికి వీలు ఉంటుంది. అయితే, నేడు మన సమాజంలో ఈ కనీస అవసరాలు ఎంత మందికి సక్రమంగా అందుతున్నాయి? అలాఅందక పోవడానికి కారణం మీ రాలోచించారా? అవును, ఆలోచించారు. కాని, కళ్ళు మూసుకున్నారు. నోరు మూసుకున్నారు. కనీసం ఇది అన్యాయం అని ఏకాంతంలోనయినా అనుకునే ధైర్యం పోగొట్టుకున్నారు. అవినీతి, బంధుప్రీతి, లంచం, వంచన, రక్కసి, రాజకీయం, చిక్కటి నల్ల ధనం. ఆకలి పిశాచాల్లా భరతమాత అంగాంగాలను పీక్కు తింటున్నాయి. యువతలో నిరాశ, నిస్పృహ, పెద్దలలో ఆవేదన, ఆందోళన, వృద్ధులలో అశాంతి, ఆక్రందన. దేశం అడుగడుగునా కనిపించే దృశ్యాలివి. ఇది పుణ్యభూమి. ప్రతి వాడూ ఈ మాట అనడం నేర్చుకున్నాడు. నా దేశ చరిత్ర పుటల్ని తిరగేస్తే ఇక్కడ జరిగిన దోపిడీ మరెక్కడా జరగ లేదేమో అనిపిస్తుంది. మతాల పేరుతో, కులాల పేరుతో, వేదాల పేరుతో, రాకుమారుల పేరుతో సామాన్యుడిని దోచుకోని క్షణం లేదు. ఈ దోపిడీ ఇంకా సాగుతూంది. సాగుతున్నా సామాన్యుడు కళ్ళు తెరవడం లేదు ( ఇప్పుడు తెర నెవరో లాగేశారు. శ్మశానంలా ఉంది. మధ్య ఒక చెట్టు. దాని చుట్టూ ఎత్తుగా పోసిన మట్టి. లేదా కూర్చోవడానికి వీలుగా ఎత్తు రాళ్ళు. జులపాలు పెంచుకుని, అస్తవ్యస్తంగా ఉన్న వేషంతో ఒక యువకుడు ఏ లోకాల్లోనో తేలియాడుతూ వచ్చాడు. మాసిన గడ్డం. చెట్టు కింద కూర్చుని భంగు త్రాగడం ప్రారంభించాడు. కవి కిది తెలియదు. ఆయన మాట్లాడేస్తున్నాడు. )

ఇది సామాన్యుడి తప్పుకాదు. ఈ తప్పంతా మేధావిది. చదువుకొని విజ్ఞానం సంపాదించిన మనది. మేధావులయిన మనం ఈ సమస్యల్ని తేలికగా తీసిపారేస్తున్నాం. మనలోనూ స్వార్థం బలిసి ఈ దోపిడీ ముఠాకు ఊడిగం చేస్తున్నాం. కాసులకు దాసులమై ఈ దోపిడీలో భాగం పంచుకొంటున్నాం. మేధావి ననుకుంటున్న నీకు, నీకు, లేదా నాకు ఈ ఆత్మవంచన తగునా? ఇట్లా ఆలోచిస్తూ ఏదయినా నాటకం వ్రాస్తే బాగుంటుందని ఒక సాయంత్రం షికారు కెడుతున్నా. ( అనుకోకుండా కవి తిరిగి చూశాడు. యువకుడు కనిపించాడు. ) అరే! ఇక్కడెవరో ఉన్నారే? ఇలాంటినిజాలు మనసులోనే అనుకోవాలి. బయటి కంటే ఎవరో అతివాదిరా అంటారు, మన మేధావులే. ( యువకుడి దగ్గరికెళ్ళాడు కవి. )

కవి: ఎవరు, బాబూ, నువ్వు? ( యువకుడు చూచాడు. దమ్ము లాగుతున్నాడు. )

కవి: నీ పేరు తెలుసుకోవచ్చా?

యువకుడు: ( కర్కశంగా ) ఏం? పోలీసోళ్ళకు చెబుతావా?

కవి: ఎంత మాట!

యువకుడు: నువ్వుచెప్పినా నాకు భయం లేదు. నా పేరు చెబితే వాళ్ళే భయపడతారు.

కవి: లిస్టులో ఉన్నా వన్న మాట.

యువకుడు: ఛ! వాళ్ళే నా లిస్టులో ఉండాలని ఏడుస్తారు. ఉండకపోతే చస్తారు.

కవి: బాబూ! ఈ ఊరు నాకు కొత్త. నా కేదో భయంగా ఉంది.

యువకుడు: పోలీసోళ్ళంటే భయపడుతున్నావు. నువ్వేమయినా కవివా?

కవి: చంపావు. అదికాదు నా భయం. నీ మాటలు చూస్తే జోరుగా ఉన్నాయి, మరి.

యువకుడు: వేసిన వేషం, చేసే పని జోరుగా లేదంటావు ( నవ్వాడు ) ఇది పెద్దోళ్ళ లక్షణం.

కవి: నిజమే?

యువకుడు: అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకు లేదు, ఇలా రా. మీ దే ఊరు?

ఇందులో

కవి
యువకుడు
మధ్య వయస్కుడు
గూండా
మేధావి
మనిషి
అబద్ధం
వరాహావతారం
తాత
కార్యదర్శి
ముగ్గురు లేక నలుగురు ప్రేక్షకులు




కవి: అన్ని ఊళ్ళూ నావే.

యువకుడు: కవుల్లా మాట్లాడకు— నాకు కోపం.

కవి: ఏం చేయమన్నావు. అది నాకు శాపం. నాదంటూ ఏ ఊరూ లేదు. నా వాళ్ళంటూ ఎవరూ లేరు. నాదంటూ ఏదీ లేదు.

యువకుడు: పేదవాడివా?

కవి: పేదల్లో పేదని. ధనికుల్లో ధనికుణ్ణి.

యువకుడు: వేదాల్లో వేదాంతం. ఏమిటీ గాలి కబుర్లు? డబ్బు కావాలా? అడుగు. ఎన్ని లక్షలు కావాలో అడుగు, ఇస్తాను.

కవి: డబ్బు. అది అక్కర్లేనిది ఎవరికి! కాని, నాకు అక్కర్లేదు.

యువకుడు: అక్కర్లేదా? డబ్బు అక్కర్లేదా? (నవ్వాడు. టక్కున ఆగిపోయాడు.) డబ్బు గురించి ఉపన్యాసం చెప్పకు. నా ప్రశ్నకు సమాధానం చెప్పు. ఈ డబ్బు కోసం ఈ కాగితాల కోసం, మా నాన్న, మా నాన్న లాంటి వాళ్ళు ఎందరో ఎన్నో తంటాలు పడుతున్నారే! మరి నీ కెందు కక్కర్లే దా డబ్బు?

కవి: అందులో సుఖం లేదు.

యువకుడు: (నవ్వాడు) సుఖం లేదా? డబ్బిస్తే సుఖం ఎంత గ్లామరస్‌గా ఉంటుందో రుచి చూశావా, ఎప్పుడయినా?

కవి: నా కనవసరం.

యువకుడు: ప్రతి ఆనందం డబ్బుకు దాసోహం అంటుంది ఈ లోకంలో.

కవి: నేను నమ్మను.

యువకుడు: నమ్మలేవు. ఎందుకో తెలుసా? నీ దగ్గర డబ్బు లేదు.

కవి: డబ్బంటే?

యువకుడు: ఎగిరే ఏరోప్లేన్ ఇంటి ముందాగుతుంది. ఎవరెన్ని మీది కోతి ఎగిరి వచ్చి ఒడిలో కూర్చుంటుంది.

కవి: నువ్వేం సాధించావు?

యువకుడు: ఆనందం అనుభవించాను.

కవి: ఎంత ఆనందం అనుభవించావో చెప్పగలవా?

యువకుడు: పిచ్చి ప్రశ్న. ఆనందం అనుభవిస్తాం కాని, ఎంత అనుభవిస్తామో ఎలా చెప్పగలం?

కవి: చెప్పలేవు. అందుకే ఇక్కడకు చేరుకున్నావు.

యువకుడు: అంటే?

కవి: శ్మశానానికి.

యువకుడు: ( ఆశ్చర్యంతో ) శ్మశానం!

కవి: అవును. ఎప్పుడో రావాల్సిన నువ్వు ఇప్పుడే వచ్చావు. కారణం తెలుసా?

యువకుడు: ( ఆలోచన. విరామం. ) మీ రెవరు?

కవి: ప్రశ్నకు జవాబు ప్రశ్న కాదు.

యువకుడు: నాకు తెలియదు.

కవి: ఆనందం అనుభవించడం వరకే నువ్వు నేర్చుకున్నావు. తృప్తి పడడం నేర్చుకోలేదు. తృప్తి లేని నీకు మనశ్శాంతి కరవయింది. నీకు డబ్బుంది. కార్లున్నాయి. మేడ లున్నాయి.

యువకుడు: అవును. మా నాన్న వరాహావతారం. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి సముద్రంలో దాచేసినట్టు, సంపద నంతా దోచి మా ఇనప్పెట్లో దాచేశాడు. నన్ను కని మా అమ్మ కళ్ళు మూసింది.

కవి: అల్లారు ముద్దుగా పెరిగావు కదూ?

యువకుడు: అంతే కాదు, ఎన్నో అలవాట్లుకూడా నేర్చుకున్నాను. తాగుడు, జూదం, వ్యభిచారం, రేసులు, స్నేహితులు. . .

కవి: ఈ చిన్న వయసులోనే?

యువకుడు: అరవై ఏళ్ళ అనుభవం సంపాదించాను. అయినా, తృప్తి లేదు. మనశ్శాంతి లేదు.

కవి: ఈ వేషం మనశ్శాంతికి మార్గం చూపుతుందా?

యువకుడు: దారి తెలియనప్పుడు ఎటో పరుగులు తీస్తాం. గోవాలో అమెరికన్ హిప్పీలతో పరిచయమయింది. వాళ్ళ సంఘంలో నన్ను నేను మరిచిపోగలనన్న ఆశ కలిగింది. అంతే. నే నిలా మారిపోయాను. తరగని సిరు లున్నాయి. నా కోసం ప్రాణ మిచ్చే నాన్న ఉన్నాడు. కాని. . .

కవి: మనశ్శాంతి లేదు. మనశ్శాంతికి మార్గం మీ నాన్న చూపలేదు. అందుకే దారి వెదుక్కుంటూ వల్లకాడు చేరుకున్నావు.

యువకుడు: ఏ కాడు చేరుకున్నా ఫరవాలేదు. నాకు శాంతి కావాలి. శాంతి కావాలి.

కవి: నేను ఇస్తాను. నాతో రా. ( కవి ముందుకు సాగాడు. రెండడుగులు వేసి యువకుడు ఆగి పోయాడు. )

యువకుడు: నేను రాను.

కవి: ఏం?

యువకుడు: నా వెంట నువ్వు రావాలి కాని, నేను నీవెంట రావడమా?

కవి: ఎన్ని సార్లిలా పప్పులో కాలేస్తావు?

యువకుడు: అది నా ఇష్టం.

కవి: సూర్యుడి చుట్టూ గ్రహాలన్నీ తిరిగితే ప్రపంచం ధనవంతుడి చుట్టూ తిరుగుతుందన్న మాట నిజమే. కాని, నువ్వు గ్రహించావు. డబ్బు శాంతి నివ్వదని, డబ్బుతో శాంతిని కొనుక్కోలేమని.

యువకుడు: నువ్వు నాకు శాంతి నిస్తావా?

కవి: సందేహమా?

యువకుడు: లేదు. అసంభవం అంటున్నాను.

కవి: నేను కవిని.

యువకుడు: అనుకున్నాను. ఏం, ఊహల లోకంలో ఊర్వశిని చూపెడతావా?

కవి: ఊర్వశి చాలా మనశ్శాంతి నివ్వడానికి?

యువకుడు: అనుభవిస్తే కాని తెలియదు.

కవి: మళ్ళీ అతృప్తి. ఆ అసంతృప్తి నుండి మళ్ళీ అశాంతి.

యువకుడు: బాగా అన్నావు.

కవి: అందుకే ఒక మార్గం ఉంది.

యువకుడు: ఏమి టా మార్గం?

కవి: నిన్ను చంపేస్తాను.

యువకుడు: ఎన్ని గుండెలు! కోటీశ్వరుడి కొడుకును చంపుతావా?

కవి: ఏం? ఎందుకు చంపలేను?

యువకుడు: చంపలేవు. చరిత్రపుటలు తిప్పు. ఎప్పుడయినా, ఎక్కడయినా ధనవంతుడు చచ్చాడా? ఎవడయినా చంపాడా?


కవి: నేను చంపుతాను.

యువకుడు: చంపలేవు. నన్ను చంపలేవు. నాకు చావు లేదు. ఈ భూమీ, నీరూ, సూర్యుడూ, చంద్రుడూ ఉన్నంతవరకు నేనూ ఉంటాను. నేనే రాజ్యం చేస్తాను. ఈ ప్రపంచం నా చుట్టే తిరుగుతుంది.


హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు

# నానబెట్టిన ఆహారధాన్యాలను రుబ్బు మెషినులు

**(SOAKED FOOD GRAINS GRINDING MACHINES)**



* మా మినీ రకం గ్రైండర్లను మీ ఇంట్లో అమర్చుకొనండి. ఇవి ఇళ్ళలో వాడకానికి ప్రత్యేకంగా తయారుచేయబడినవి. మోటారుతోసహా గ్రైండరు ఖరీదు రు. 1,600/-లు మాత్రమే. నెలసరి విద్యుచ్ఛక్తి బిల్లు రు. 2/-ల లోపలే ఉంటుంది.
* హొటళ్ళు, హాస్టళ్ళు, క్యాంటీన్లకు వేరు వేరు నమూనాలు ఒంటి గ్రైండరువి, జంట గ్రైండర్లవి ఉన్నవి.
* ఈ గ్రైండర్లను వ్యాపార నిమిత్తములకుకూడ పెట్టుకొనవచ్చును. వీటితో నిరుద్యోగులు ఇంటివద్ద నుండే మంచి ఆదాయము పొంద గలరు.
* చిక్కు పెట్టకుండ పనిచేసేట్లు మంచి గ్యారంటీతో అమ్మబడుతున్నవి.

మేము రోటరీ నూనె మరలు, ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు, పిండి మరలు, మిరపపొడి మెషినరి, సేమ్యా మిషనరీ, కాఫీగింజల గ్రైండర్లు మరియు రోస్టర్లు, సావకారన్ మెషినులు, ఉర్లగడ్డ చిప్స్ తయారుచేయు మెషినులు, పీగడతీయునవి, వేరుశనగ పొట్టు తీయునవి, ఎలెక్ట్రిక్ మోటార్లు వగైరా కూడ సప్లయి చేయుచున్నాము. ఈ మెషినులను మేము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు స్వయం ఉపాధి పథకముల ద్వారా సప్లయి చేయుచున్నాము.

*బూటకపు ఏజంట్లవల్లను, మాయ కంపెనీలవల్లను మోసపోకండి. సరాసరి మాతో వ్యవహరించండి.*

వివరాలకు వ్రాయండి లేదా విచ్చేయండి: **శ్రీ బాలాజీ మిల్ స్టోర్స్,** ఫోన్లు: షోరూం: 77327 నివాసం: 78103

**145/ఏ, రాష్ట్రపతి రోడ్డు, గుజరాతీ హైస్కూలుకు ఎదురుగ, సికింద్రాబాద్ – 500003.**

ARTEX

కవి: ఇది నీ అహంకారం. నాకు భయం లేదు. నిన్ను సృష్టించినది నేను. నేనే నిన్ను చంపుతాను. ( వీధికి వెళ్ళాడు. ఇంతలో ఒక తాత హఠాత్తుగా రంగం మీదికి వచ్చాడు. పండిన పండులా ఉన్నాడు.

తాత: బాబ్బాబు! దండమెడతాను. అన్యాయం చెయ్యకండి బాబూ. బుడ్డోడు. తప్పు కాయండి మీ కాళ్ళుట్టుకుంటాను.

కవి: తాతా?

యువకుడు: ఎవ రీ ముసలాడు?

తాత: అ న్నా అను. కైపెక్కి పోనాదేంటి? ముసిలోణ్ణి కాక పసుపోణ్ణ ట్రా! బరువు మోసి, నడుం వంగి పోనాది. శక్తితంతా కరిగిపోనాది. కాని, బాబూ! నా కండ్లల్లో ఆశ ఇగిరిపోనేదు, బాబూ. ఇదో — ఈడే నా ఆశ.

యువకుడు: ఎవడో పిచ్చివాడు! ( అంటూ చెట్టు క్రింది కెళ్ళాడు. అతని మీద ఎర్రటి వెలుతురు స్పాట్ ద్వారా పడి కొంత సేపటికి పసుపు పచ్చగా మారిపోయింది.)

తాత: ఆడంతే, బాబూ. సదవేస్తే పిసలు పిసలు అన్నాడట. అట్టాగయినాది యీడి బతుకు.

కవి: తాతా! నీ కెవరూ లేరా?






## రామతీర్థ బ్రాహ్మీ ఆయిల్

స్పెషల్ నం. 1 రిజిస్టర్డు

చుండ్రు, జుట్టు రాలిపోవుటను నివారించే ఒక అమూల్యమైన ఓషధీకృతమైన తలనూనె. ఇది విలువయైన అనేక దినుసులతో శాస్త్రీయంగా తయారు చెయ్యబడినది. మెదడును చల్లబరచి ఆరోగ్యాన్ని అభివృద్ధి పరచి, సుఖ నిద్ర నిస్తుంది. శరీర మర్దనకు సిక్కిలి ఉత్తమమైనది. ప్రతి వారికి అన్ని ఋతువులలోను ఉపయోగమైనది.

ప్రతిచోటా లభిస్తుంది.

**శ్రీ రామతీర్థ యోగాశ్రమం,**

దాదర్, సెంట్రల్ రైల్వే, బొంబాయి - 400 014. ఫోన్: 442899

## చిత్రకళను అభ్యసించువారికి & డ్రాయింగు టీచర్సుకు

ప్రఖ్యాత చిత్రకారులు **శ్రీ కంచర్ల బ్రహ్మయ్యగారిచే** రచించబడిన **"FREE HAND OUTLINE AND MODEL DRAWING."** చిత్రకళను అభ్యసించవలెనను ఆసక్తి కలవారు ఈ పుస్తకము ద్వారా సులభ పద్ధతులలో ఉపాధ్యాయునితో నిమిత్తం లేకుండా మంచి చిత్రకళను అభ్యసించవచ్చును. గవర్నమెంటు నిర్వహించు లోయర్ అండ్ హైయర్ గ్రేడు డ్రాయింగు పరీక్షలకు పోవు విద్యార్థులకు ఇది కల్పతరువు. అంతేకాదు, ప్రతి హైస్కూలు లైబ్రరీయందును, చిత్రకళాభిమానుల దగ్గరయును విధిగా ఉండదగినది. క్రొత్త కూర్పులతో రెండవ ముద్రణ వెలువడినది. మంచి బైండింగుతో ఉన్నది. ఖరీదు రు. 15/- వి.పి. ఛార్జీలు రు. 4-50 అదనము. వెంటనే వ్రాయండి.

**Mrs. K. BRAHMAIAH, 7/8, First Cross Street, United India Colony, Kodambakkam, MADRAS-24.**

DEVI

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

# లక్ష్మి సిల్కు బజార్

హోటల్ శ్రీదేవి ఎదుట, తిలక్‌రోడ్, అబిడ్స్, హైదరాబాదు - 500001.

వివాహ శుభకార్యములకు కాంచీపురం పట్టు చీరలు మా ప్రత్యేకత.

కంచి, ధర్మవరం, బెనారస్, బెంగుళూరు, ఆరణి ప్రింటెడ్ పట్టు చీరలు, సిఫాన్, చినాన్, జార్జెటు, పోచంపల్లి, గద్వాల్, వెంకటగిరి, కంచి, కాటన్ కళాక్షేత్ర, శాంతినికేతన్, మధుర, చుంగిడి మరియు అన్ని రకముల మిల్ చీరలు మావద్ద లభించును.

తాత: ఉన్నారు, బాబూ, కొడుకూ, కోడల్గూ. తలుసుకుంటే గుండె సెరువై పోతాది, బాబూ. ఆడికి తొమ్మిదేళ్ళు. వరాతారం మిల్లులో పన్జేసే వాడు నా కొడుకు. అదేదో మిసినీ సెక్రం ఇరిగి మీద బడితే పానాలొగ్గేశాడు. కోడలేమో దానికి శయరోగం. కుశించి కుశించి ఒక నాడదీ దాటుకొంది.

యువకుడు: ( అరిచాడు బాధగా. ) అమ్మా!

తాత: ( కంగారు ) ఒరేయ్, సినయ్యా! ఏమైందిరా? ( దగ్గరి కెళ్ళబోయాడు )

యువకుడు: రాకు. నా దగ్గరకు రాకు.

తాత: ఏంట్రా, ఎదవ మనసు ఉండక ఎడుసుటూ వచ్చా. కాసిని నూకలుంటే గంజి కాశా. తాగి నీ మానాన నువు పో. రెక్కలొచ్చినయ్ గదరా? అప్పరం ముక్క తెలిసికొంటవి గదా? ఈ ముసిలోడు ఏడ జస్తే నీ కేం! కాని, ఒరే, సినయ్యా, రోజు కొక పారయినా నీ మొకం సూపించెల్లరా. నా కంతే సాలు. నా కంతే సాలు. ( వెడుతూ వెనక్కి తిరిగొచ్చి ) అయ్యగారూ. ఆడికి బుద్ధి సెప్పండి. ఎర్రెదవ! ( వచ్చిన దారినే వెళ్ళాడు. కవి యువకుడి భుజంపై చేయి వేశాడు. ఒకడుగు వెనక్కు వేశాడు యువకుడు. )

కవి: నువ్వెవ్వరో ఒక సామాన్యుడిని. ( కవిని చూచి తల దించుకున్నాడు యువకుడు. )

కవి: ఈ సంధి యుగం తయారు చేసిన బొమ్మవి. అతి సామాన్యుడి కుటుంబంలో పుట్టావు. పైకెగరాలని ప్రయత్నించావు. కాని, ఈ సంఘాన్ని పాలించే పాలకులు నిన్ను త్రిశంకుడిని చేశారు. ఏ వాతావరణంలో నువ్వు బ్రతకలేవు. కొత్త వాతావరణం సృష్టించుకునే దమ్ము నీలో లేదు. రెంటికీ చెడ్డ రేవడ వయ్యావు. కూలీ చేయలేవు. ఉద్యోగమూ సంపాదించలేవు. ఈ సంధి యుగం సృష్టించిన మరబొమ్మ. . .

యువకుడు: కాదు. నేను మరబొమ్మను కాదు.

కవి: మరి, మరిజువానా దాసుడవా?

యువకుడు: అంతకన్నా కాదు.

కవి: మరేమిటి నువ్వు?

యువకుడు: నాకు ఉద్యోగం లేదు. డిగ్రీ మాత్రం ఉంది. ప్రత్యేకంగా పస్తులుండి చదువుకున్నానని చెప్పనవసరం లేదు. తాత ఒకే బాధ చూడలేను. ఆ మురికిలో ఊపిరి పీల్చలేను. బ్రతుకుపై రోత, ఎలాగో, ...

కవి: అందుకె పొంగు పోరలో ఆశను, ఆనందాన్ని వెతుకుతున్నావు. బ్రతుకును బుగ్గి చేసుకుంటున్నావు.

యువకుడు: బ్రతుకూ. . . బుగ్గి! నాన్న పోయిననాడు, అమ్మ కన్ను మూసిననాడు, డిగ్రీ చేతో పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరిగిననాడు అదే పోయాను. ఇక నాకు మిగిలింది...

కవి: నిరాశ. కాకుంటే చావు. ఈ నీతి నీ జాతికి శాపం కాదా?

యువకుడు: నా జాతి. . . నా నీతి. . . మోసపోయాను. ఈ మాట లింక నన్ను మోసం చేయలేవు... లేవు.

కవి: ఆలోచించు. లేనివాడు నిరాశా నిస్పృహాలతో పిచ్చి అవుతున్నాడు. ఉన్నవాడు ఇంకెలా తెలియని

ఆనందం కోసం ఇలా మారుతున్నాడు. దీని పరిణామం?

యువకుడు: నా కనవసరం.

కవి: అయితే, నిన్ను చంపే అధికారం నా కుంది.

యువకుడు: ( నవ్వేశాడు. )

కవి: నవ్వు కాదు, నిజం. నీ లాంటి అమరులు నా కక్కరలేదు. నా క్కావలసింది దేముళ్ళు, త్రాములు, ప్రభంజనంలా దూసుకుపోయే ఆటంబాంబులు.

యువకుడు: ( వికటంగా నవ్వుతూ ) నువ్వు పిచ్చోడివి ... నువ్వు పిచ్చోడివి. ( వెళ్ళబోయాడు )

కవి: వరాహావతారంతా సముద్రాన్ని గాలించి, గాలించి . . .

యువకుడు: ( ఆగావ ) ఆగు. వాడి పేరెత్తకు.

కవి: వాడెవడు?

యువకుడు: వరాహావతారం! వాడే. వాడే. . .

కవి: కోటీశ్వరుడా?

యువకుడు: అవును. . . కాదు. . . వాడు కాదు. . . వాళ్ళమ్మాయి. . . వాళ్ళమ్మాయి. . . షీల. . . షీలా. . . ( అరుచుకుంటూ పరుగెత్తాడు. కవి ముందు కొచ్చాడు. )

కవి: ఇదీ యువత. గుడిసెకూ, మేడకూ పెళ్ళి కేవలం కథల్లో, సినిమాల్లో జరుగుతుందన్న సత్యం తెలుసు కోలేని యువతరం. ఈ సంఘర్షణ తప్పదు. ( ప్రేక్షకుల్లో నుంచి ఒకడు లేచాడు. )

ఒక ప్రేక్షకుడు: కవిగారూ! నాటకం అంటే ఏమిటో కంఠశోష?

కవి: అవును, మీ క్కావలసినవి లేవు. ఏడడుగుల హీరో, ఆరడుగుల హీరోయిన్, వీధి పట్టని కారు, ఆకాశం అందుకునే మేడ, బృందావన్ గార్డెన్స్, మహదేవన్ సంగీతం, పచ్చగడ్డి కోసే పడుచు పిల్ల లేవు గదూ? ( ఆవేశంగా ) మీకు జీవితాలు అక్కర్లేదు. కలలు కావాలి. ( గట్టిగా అన్నాడు ) కలలు కావాలి. ( అంతకు ముందే రంగస్థలం పైకి ఒక మధ్య వయస్కుడు వచ్చి ఉన్నాడు. ఏదో వెదుకుతున్నాడు. చివరి మాటలు విన్నాడు. )

మధ్య వయస్కుడు: ( ఆశగా ) ఏవీ? ఎక్కడ? ( కవి ఆశ్చర్యంగా తిరిగి చూశాడు. )

కవి: ( దగ్గరగా వెళ్ళాడు ) ఏం కావాలా?

మ. వ: వెదికాను. ఎక్కడా దొరకలా? నీ దగ్గరున్నాయా?

కవి: అన్నం తినవా?

మ. వ: తిన్నా చాలదు. అందుకే కలలు తిని బ్రతుకుతాను.

కవి: నువ్వు కవివా?

మ. వ: ఏం, కవులే తినాలా కలలు! మేము తినకూడదా!

కవి: గుమాస్తావా?

మ. వ: ములకన వేస్తున్నావా?

కవి: లేదు. బ్రిటిష్ వాళ్ళు సృష్టించిన ఈ కొత్త కులాన్ని చూచి జాలి పడుతున్నాను.

మ. వ: నా కేం తక్కువని?

కవి: ఒక్కటే. మనశ్శాంతి.

మ. వ: నీ కెలా తెలుసు?

కవి: లేకుంటే కలలు వెదుక్కొంటూ ఇంత దూరం రావుగా?

మ. వ: నువ్వూ గుమాస్తావా?

కవి: ఏం, కాకూడదా?

మ. వ: వద్దు. ఈ నరకంలో అడుగు పెట్టకు.

కవి: నీతి, నిజాయితీ మధ్య నలిగిన నలుసువా?

మ. వ: కాదు. అవినీతికి దాసోహం అయిన అభాగ్యుడినే.

కవి: మరి, నీకు కలలు తిని బ్రతకాల్సిన ఖర్మేం కాలింది?

మ. వ: ఏం చెప్పను? తొమ్మండుగురు సంతానం. అందులో ఆరుగురు ఆడపిల్లలు. పెళ్ళి కావా లంటున్నారు. ఆడదాని కడేం జబ్బో మంచం దిగదు. ఇక మగాడిదలు. హుఁ. వెన్నెముకనే విరిచేశారు. పరువూ లేదు, ప్రతిష్ఠా లేదు. మా పెద్దమ్మాయి బి. ఎ. చదివింది. ఆ వరాహావతారం . . .


కవి: ఎవ డీ వరాహావతారం?

మ. వ: నా యజమాని. ఆఫీసులో అందరూ నన్ను చూచి నవ్వుతారు. అంతా "మావాఁ" అంటారు. నీ కేం మావాఁ, బంగారు పిచుకను పట్టింది


# ఏదృష్టితో చూసినా చక్కని బల్బు



ఫిలిప్స్




## ఫిలిప్స్ బల్బు

ఫిలిప్స్—ల్యాంపులు మరియు కాంతిరంగాలలో ముందంజవేసినవారు.

PHL-9546

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్



దృష్టి లోపమా?

వికృతమైన కండ్లజోడు లేకుండ మంచిచూపు

కాంటాక్ట్ లెన్సులు

(గట్టివి లేక మెత్తనివి)

అమర్చుకొని సహజంగా ఉండుటకు అత్యాధునికమైన దిగుమతి చేసుకొన్న పరికరముతో అమర్చు నిపుణులు: డా॥ ఆర్. శ్రీనివాసాచార్యను సంప్రదించండి.

ఫోన్: 379.

తేడా గమనించండి

కాన్‌టాక్ట్ లెన్స్ క్లినిక్, 7-36-15, మెయిన్ రోడ్, తెనాలి-522201, ఆం.ప్ర.

లక్షలాది ప్రజలు వాడుతారు!

ఎఫ్.కె.సి బనియన్లు

TRADE MARK

F.K.C BANIANS

REGD.NO. 256252.




TEL: FRIENDS PHONE: 20505

FRIENDS KNITTING Co.

KAMRAJ ROAD... TIRUPUR-4

Agent for Andhra Pradesh G. SUBBA RAO

H.O. Dr. Vallakki Street, Tenali.

B.O. 1-3-116, Raja Mudaliar Street, Kalasiguda, Secunderabad,

and

T. K. SUBRAMANIAM Tirupur.


నీ కూతురు అంటారు. కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది. ఈ చేతో దొంగ లెక్కలు వ్రాశాను. దొంగ సంతకాలు చేశాను. కొంపలు తీయించాను. గుంతల్లో తోయించాను.

కవి: ఇక ఏ దిక్కూ లేక కలలు తింటూ బ్రతుకుతున్నావు. ఈ శ్మశానంలో కలలు వెదుకుతున్నావు.

మ. వ: ఇది శ్మశానమా?

కవి: భయపడుతున్నావా?

మ. వ: దారి తప్పి వచ్చాను. బార్‌కు పోదామనుకున్నాను. ఇక్కడేదో నాటకం అంటే వచ్చాను.

కవి: బార్‌లో కలలు అమ్ముతారా?

మ. వ: అక్కడో అమ్మాయి ఉంది. నవ్వుతూ గ్లాసు అందిస్తుంది.

కవి: నీ లాంటి వారిని జోకొట్టడానికి సంఘం సృష్టించిన గొప్ప స్వర్గం.

మ. వ: నువ్వూ రా. ఆ స్వర్గానికి పోదాం.

కవి: నిన్నిక్కడిమండే స్వర్గానికి పంపిస్తాను. పోతావా?

మ. వ: నీ స్వర్గంలో నా భార్య, పిల్లలు ఉండరు కదా!

కవి: పిచ్చోడా! అక్కడ మేనక ఉంటుంది. రంభ ఉంటుంది.

మ. వ: అయితే, పంపించు. కాని. . . కాని, అక్కడికి వరాహావతారం రాడుగా?

కవి: వస్తే ఏం?

మ. వ: రంభను, మేనకను వా డెగరేసుకుపోడూ?

కవి: అంత భయమైతే వాడి గొంతునొక్కేస్తే పోలే?

మ. వ: (ఎగిరి పడ్డాడు) అమ్మో! ఎంత మాట! ఎవరూ లేరుగా?

కవి: నేను చంపుతాను వాణ్ణి.

మ. వ: నువ్వెవరు? (భయపడ్డాడు.)

కవి: నీ అంతరాత్మను.

మ. వ: నాకు అంతరాత్మా?

కవి: కాకుంటే నీలో దాగిన తీరని కోరికను.

మ. వ: కాదు. . . కాదు. . .

కవి: ఒప్పుకో. లేకుంటే నిన్నే చంపుతాను. నిన్నే చంపుతాను.

మ. వ: దెయ్యం. . .దెయ్యం. . . వరాహావతారంగారూ! వరాహావ... (పరుగెత్తాడు.)

(కవి నవ్వాడు. బాగా ముందుకు వచ్చాడు)

కవి: సంసారం చేయాలన్నా ఈ పగటు జీవికి యజమాని అనుమతి ఇవ్వాలి. ఈ మానసిక దాస్యం జాతిని నిటారుగా నిలబెట్ట గలుగుతుందా? అన్నదే ప్రశ్న. దీనికి జవాబేమిటి? ("సుక్కరా సుకబెమ్మమూ, ఓరి గువ్వనాయాల, సుక్కే సూపిత్తదిరా సుక్కల పెపంచమూ. సుక్కరా సుకబెమ్మమూ" అని పాడుకుంటూ ఒక వికృతాకారం తూలుతూ రంగం పైకి వచ్చింది.)

మరో ప్రేక్షకుడు: అదుగో జవాబు. (అరిచాడు. ప్రేక్షకులు నవ్వారు.)

కవి: మనం నవ్వడం నేర్చుకొన్నాం. ఆలోచించడం మానేశాం. ఆలోచించే ఓపిక లేక ఇదంతా నొసటి వ్రాత అని సరిపెట్టుకుంటున్నాం.

(ఆకారం ఈ లోపల చెట్టు కింద చతికిలబడి ఓడీ పిలుస్తూంది.)

వి. ఆకారం: ఏందిరా గువ్వనాయాల! కూయ్ కూయ్ మంటునావు?

కవి: ( అటు తిరిగి ) అయ్యో, నన్నేనా అంటున్నావు!

వి. ఆకారం: అందరూ గువ్వలే నా దృష్టికి. మనిషే కనిపించరే. అట్టా అట్టా పిసికి పారెయ్య డమే.

కవి: గువ్వల్నే? పాపం! అవేం చేశాయి, నాయనా?

వి. ఆకారం: పుణ్ణెం. నోర్మూయ్యహే! నా బాస నీకు తెల్దు. ఒరేమ్, గండా! అదుగోరా గువ్వ అంటాడు. అంతే. మనం పిసికేత్తాం.

కవి: తమరి పేరు గండంగారా?

గండడు: కాదహే! నా పేరు గండడు. గండడి పేరంటే ఎవడి గుండెయినా వరే తవె మనాల్సిందే. గాడిదలుకూడా నీళ్ళు తాగవు.

కవి: గాడిదలా?

గండడు: నీ కేం తెల్దహే. గాడిదకు తెలివి జాస్తి. మతి మరుపూ జాస్తి. అట్టాడిదే నీళ్ళు తాగదంటే మిగతా అంతా లెక్కా?

కవి: చాలా కొత్తగా ఉన్నాయి. నీ మాటలు.

గండడు: నీ కేం తెల్దహే. ఓ గువ్వనాయాలు. మొన్నకు మొన్న ఆ నాయాలు నీలిగతాడా? పతికినోడంట, లీడరంట, లీడరు గువ్వ నాయాల. ఫాక్టరీలో కూలీ నాయాళనంతా ఎంటేసుకుని స్ట్రైకు జేయిస్తాడా? అయ్యగోరి ఆడరయింది. అంతే. వాడి ప్యాణాలు ఊచ్ కాకి.

కవి: ప్రాణాలే తీసేశావా?

గండడు: ( వికటంగా నవ్వాడు. ) హే. . . హే. . . గువ్వనాయాల. నీ కేం తెల్దహే! బెమ్మయ్య పని పాణాలు పొయ్యడం, నా పని తియ్యడం.

కవి: మరి నా ప్రాణాలు?

గండడు: భయపడకహే. అయ్యగోరి ఆర్డరు కావాలి.

కవి: అయ్యగోరా? వాడెవడు?

గండడు: వాడు! తల తిరుగుతాందిరా, గువ్వా? మా అయ్యగోరంటే ఎవరు? వరాహావతారంగోరు.

కవి: నాకు తెలియదు గదా మీ అయ్యగోరు 'వరాహం' అని!

గండడు: అవును గదో! నీ కేం తెల్దహే. ఇయ్యాల్టికి మా అయ్యగోరు సుక్కేసుకొని పక్కమీద సుక్కతో కులుకుతుంటాడు. మనం సుక్కేసు కొన్నాం. ఇంక కునుకు తీద్దాం. ( పడుకున్న వాడు లేచి ) ఇదుగో. అయ్యోరా, ఆ అవతారం గాడు లేడూ? సీను. ఆ సీను నాయాలి కూతురు అయ్యగోర్ని గట్టిగా పట్టేసిందిలే. సుక్కల్ని తెచ్చే పని తగ్గింది మనకు. ( పడుకొని మళ్ళీ లేచాడు. ) ఇదుగో, గువ్వా! నువ్వూ పడుకో. అయ్యగోర్ని అనుభవించని. ( మళ్ళీ లేచాడు. ) అయ్యగోరికి సుక్కలంటే శానా యిట్టం. కోడిపుంజు. ఏమయ్యో, కొత్తోడి వంటున్నావు. జాగర్త... ( అంటూ నిద్రలో మునిగాడు. ) రంగమంతా చీకటై పోయింది. ఆ చీకట్లో ఒక వెలుగు గండడి మీద పడి మాయ మయింది. )

కవి: గండా! గండా! ( గండడు మామూలుగా లేచాడు. ఎర్రటి కాంతి రంగంపై వ్యాపించింది. ) లే. లేచి నిలబడు. అలా కాదు. మనిషిగా, నిటారుగా నిలబడు. ( నిలబడ్డాడు. ) ఇది ప్రజా న్యాయ స్థానం. ఇక్కడ శిక్షలు లేవు. జైళ్ళు లేవు. నిజం ఒప్పుకుంటే చాలు. నిజం చెబితే చాలు. నీ తల్లి తండ్రు లెవరు?

గండడు: తండ్రెవరో తెల్దు. నాకు బుద్ధి తెలిసే టప్పటికే సచ్చిపోయాడు. అమ్మ తెలుసు. ఈ పేటలో ఆ మురికి కాలవ పక్కన సినిమా కాగితాలు కప్పిన గూట్లో ఉండేది. నా కేడే ళ్ళప్పుడు మా అమ్మ ఆకలికి తాళలేక నన్ను అమ్మేసింది ఐదు రూపాయలకు.

కవి: ఎవరికి?

గండడు: ఒక సైకిలుషాపోడికి.

కవి: మళ్ళీ మీ అమ్మను చూశ్శేనా?

గండడు: ఎక్కడుంది సూడడానికి! రెండోనాడే సచ్చింది. ఆ సైకిల్‌షాపోడు మా అమ్మను పెరిసి వాడంట. అవమానం భరించలేక కిస్టలో దూకేసిందంట.

కవి: ఎవ డా సైకిల్ షాపోడు?

గండడు: ఇంకెవడు? వీడే—వరాతారంగాడు.

కవి: నిజమా?

గండడు: అచ్చరాలా నిజం. వాడి బతుకంతా నాకు తెలుసు. సైకిళ్ళు రిపేరు చేసుకుని బతికే వాడు. అప్పు డెవరో సొతంత్రం సొతంత్రం అని అరుస్తూ తిరిగే వోళ్ళ వీధులెంబడి. వాళ్ళతో జెండా పట్టుకుని తిరిగాడు. గుడ్డలు మార్చేసినాడు. సొతంత్రం వచ్చింది. వీడు పెద్ద కంటాక్టర్ అయిపోయాడు. లచ్చలకు లచ్చలు ఇట్టే వచ్చేశాయి.

కవి: మరి, నీ బ్రతు కిట్టా కాలిందేమిటి?

గండడు: ఏం చెయ్యను? వాడి తిండి తిన్నాను. గుడ్డ కట్టాను. ఈ రగతం, కండలు, బలం అంతా వాడిచ్చిందే. ఒకనాడు. . .

కవి: ఎవడి గొంతయినా పిసకమన్నాడా?

గండడు: కాదు. కట్టిన బ్రిడిజీని డైనమిట్‌తో పేల్చేయ మన్నాడు. ఆ పని చేస్తూండగా పట్టుబడి పోయాను. పదేళ్ళు జైలు. బయటకు రాగానే కారుతో కనిపించాడు వరాతారం. అంతే. . .

కవి: వాడింటి కుక్కను జేశాడు నిన్ను. కుక్క విశ్వాసం మెచ్చదగిందే. కాని కుక్క బుద్ధి నీచమయింది.

గండడు: నా కేం తెల్దు.

కవి: మరి నీకు తెలిసిందేమిటి?

గండడు: సుక్కేయడం, సుక్కల్ని తేవడం, పాణాలు తియడం.

కవి: ఎవరి ప్రాణాలు తీశావ్?

గండడు: ఎదురు తిరిగినోళ్ళవి!

కవి: ఎవరికి?

గండడు: మా అయ్యగోరికి.

కవి: అంటే వరాహావతారం. బాగా ఆలోచించు. ఈ వరాహావతారానికి ఎదురు తిరిగే వాళ్ళంతా ఎవరు?

గండడు: ( మాట్లాడడు. )

కవి: మాట్లాడు. బాగా ఆలోచించి మాట్లాడు.

గండడు: కడుపులు కాలేవాళ్ళు.

కవి: నువ్వూ ఆ జాతి వాడివే గదా?

గండడు: ఎవరయ్యా నువ్వు—బలే దెబ్బ గొడితివే!

కవి: నిజం చెప్పు. ఏ జనం నుండి వచ్చావో ఆ జనం ప్రాణాలు తీస్తున్నావ్. నీ అన్నలు, తమ్ముళ్ళు, అక్కలు, చెల్లెళ్ళు గొంతులు ఎవడో ఒక్కడికోసం,

వైద్యము

నత్తి యుందా? బాగుగా మాట్లాడు. డా॥ మూరత్‌కర్ "అంటిస్టామర్ పెట్టు" వాడండి. అనేకులు లాభపడ్డారు. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాసి 50 పై. ల స్టాంపు జతపరచి పంపండి.

RAMAKANT BROTHERS,
480, Shanwarapeth,
Poona-30

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు-600017

కమ్మని రుచికి, సువాసనకు
బుల్ బుల్
బ్రాండ్ (మిశ్రమ)
ఇంగువనే వాడండి


తయారుచేయువారు:
భల్లా బ్రదర్స్, లూధియానా.

వాడి ఆనందం కోసం, వాణ్ణి రక్షించడం కోసం. నొక్కుతున్నావ్. ఇది నీ జాతికి ద్రోహం కాదా? నిన్ను నువ్వు చంపుకోవడం కాదా? కన్నబిడ్డల్ని తినే నాగుబాముకూ, నీకూ తేడా ఏమిటి?

గండడు: అవును. అవును.

కవి: కాలే కడుపులు ఎదురు తిరగకేం చేస్తాయి? వాణ్ణిచూడు—ఇన్ని మెతుకులుపడేసి, ఇంత అప్పుతం పోసి నీ చేతనే నీ వాళ్ళ గొంతులు కోయిస్తున్నాడు. నువ్వు ద్రోహివి. నీలాంటి పురుగులు బ్రతకూడదు. బ్రతకూడదు. (ఎర్రటి కాంతి మాయ మయింది. తెల్లటి కాంతి. కవి పడుకుని ఉన్న గండడి గొంతు నొక్కబోయాడు. గండడు బెదురుగా లేచాడు.)

గండడు: ఎవడ్రా గువ్వనాయాలు — నామీద సెయ్యేసింది?

కవి: నిన్ను నేను చంపుతాను. చంపుతాను.

గండడు: కలవరిత్తున్నాడహే గువ్వ నాయాలు! నన్ను సంపే గుండె నీ కుందా?

కవి: ఉంది. ఉంది.

గండడు: (నవ్వేశాడు) నువ్వు కొత్తోడివి. నీ- కేం తెల్దు. ఒక గుద్దు కూడా ఎందుకు? అర గుద్దు సాలు... లరి లంటావ్.

కవి: గండా! నీ చుట్టూ చూడు. కళ్ళు తెరిచి చూడు.

గండడు: (చూశాడు.) గువ్వనాయాల. అంతా సమాధులెనే. మశానమే. పిశాచా లుంటాయ్.

కవి: నేను పిశాచాన్ని. నిన్ను చంపి తింటాను.

గండడు: ఒరి గువ్వ నాయాల! ఇంత ఎక్కగున్నా వేంది?

కవి: అన్నేళ్ళ నుండి ఆగారం లేదు. ఆంబోతులా ఉన్నావు. కడుపు నిండా తిండి. నాకు పండగ. (చిత్రంగా అభినయిస్తూ గండడి మీది కెళ్ళబోయాడు.)

గండడు: అంతా మనిసిలాగున్నావే!

కవి: మనిషే పిశాచం. పిశాచమే మనిషి. తేడా లేదు. గండా! నా కాకలి. నిన్ను తింటాను. (మీదికి వెళ్ళాడు.)

గండడు: ఇదేం పిక్కురా, గువ్వ నాయాల! వరాతారం గోరూ! వరాతారంగోరూ! (పరుగెత్తి పోయాడు. కవి ముందుకు వచ్చాడు.)

కవి: వజ్రాన్ని కోయగలిగింది వజ్రమే. ఇది తమాషా కాదు. జరుగుతున్నది. ఉన్నవాడు లేనివాడి చేతనే లేనివాడి కొంప తీయిస్తున్నాడు. వాడి కన్ను వాడి వేలితోనే పొడుచుకునేలా చేస్తున్నాడు. ఇది తెలియని గండడి లాంటివాళ్ళు మక్కల్లా విశ్వాసం కురిపిస్తున్నారు. (కార్యదర్శి వచ్చాడు.)

కార్యదర్శి: కవిగారూ! కవిగారూ! ఇదేమిటి, కర్టెన్ లాగేశారప్పుడే? (కర్టెన్ మూసేశాడు. ఇద్దరూ బాగా ముందుకు వచ్చారు.)

ఒక ప్రేక్షకుడు: ఎవరండీ ఈ కవి?

కార్యదర్శి: ఏం బోర్ కొట్టిస్తున్నాడా?

ఇంకో ప్రేక్షకుడు: అంతే కాదు. ప్రతివాణ్ణి చంపుతానంటున్నాడు.

మరో. ప్రే: నన్ను చంపుతా నన్నాడు.

ఒక ప్రే: అన్యాయంగా నా మీదికి వచ్చాడు.

ఇంకో. ప్రే: పిశాచంలా పీక్కు తింటా నన్నాడు.

కార్యదర్శి: (భయం) కవిగారూ!

కవి: మీ కెందుకండీ భయం?

కార్యదర్శి: కథలేవో చెప్పక చంపడాలూ, నరకడాలూ ఏమిటండీ?


కవి: నరకడం కాదు వీళ్ళను నమిలి పారెయ్యాలి. (ప్రేక్షకుల్లో గోల. "నోర్మూయ్. మొహం చూడ్రా. నమిలేస్తాడట. వీడెవడో నక్సలైట్ కవిలా ఉన్నాడ్రా" అని కేకలు.)

కార్యదర్శి: మహాశయులారా! శాంతించండి. శాంతించండి. కవిగారూ! కొంప ముంచారు గదండీ!

కవి: మీ రేం కంగారు పడకండి. ఈ జనం వరి సోడా గాస్ లాంటిది. ఏం భయం లేదు. మహాజనులారా అరవండి. గోల చేయండి. నాట్యం చెయ్యండి. సంతోషిస్తాను. (విరామం. గోల తగ్గింది.) సత్యహరిశ్చంద్రుడు మా వాడని రొమ్ము గుద్దుకొనే మీకు, శ్రీరామచంద్రుడు మా కాదనే పురుషుడని గర్వంగా చెప్పుకు దేమీకు, బుద్ధభగవానుడు ఈ మట్టిలో పుట్టాడని చాటి చెప్పుకునే మీకు, మహాత్మాగాంధీ వారసులంమేము అనుకునే మీకు నిజాలుఅక్కర్లేదు. జరుగుతున్న చరిత్ర అక్కర్లేదు. మీకు కథలు కావాలి. జోల పాటలు కావాలి. మీకు నిద్ర కావాలి. మరిచిపోకండి. నక్సలైట్లు కాని, నాయకులు కాని మరొకరు మిమ్మల్ని ఉద్ధరించరు. నేను మానవతావాదిని. మానవతా దృష్టితో ఎదుటివాడిని చూడమంటున్నాను. నేను నమిలి పారేస్తా నన్నది మీలో మేల్కొని గంతులు వేస్తున్న రాక్షసత్వాన్ని. మనిషిని మనిషిగా చూడలేని నైజాన్ని.

కార్యదర్శి: ఎన్ని చిక్కులు తెచ్చి పెట్టాడయ్యా ఈ కవి! ఎవరయ్యా అక్కడ? ఆక్టర్సంతా రెడీయేనా! ప్రదర్శన ప్రారంభిద్దాం. కవిగారూ! లా రెళ్ళి కూర్చోండి. కర్టెన్ లాగెయ్యండయ్యా. (లోపలి కెళ్ళాడు. 'ఆగండి!' అరిచాడు కవి. కాని కర్టెన్ లాగేశారు ఎవరో. అవొక ఆఫీసులా ఉంది. 35 ఏళ్ళ మేధావి. దర్జాగా కూర్చొని పైప్ పీలుస్తూ, ఫైల్ చూస్తున్నాడు. కవి స్టేజీ దిగి వెళ్ళబోయాడు.)


మా ఖాతాదారు లందరికి మా హృదయపూర్వక
ఉగాది శుభాకాంక్షలు




టెక్సాస్
బనియన్లు

టెక్సాస్ నిటింగ్ కంపెనీ,
తిరుప్పూర్ - 638604

మేధావి: డు నాట్ బి సిల్లీ కమిన్. ( కవి ఆగిపోయాడు. మేధావి ఫైల్ చూసుకుంటున్నాడు. కవి మెల్లగా అతడి దగ్గిరి కెళ్ళాడు. )

కవి: అయ్యా, నన్నేనా రమ్మన్నారు?

మేధావి: బిసీటెడ్. ( కవి జంకుతూ కూర్చున్నాడు. ఫోన్ మ్రోగింది. మేధావి అందుకున్నాడు ) ఎస్. పతి స్పీకింగ్... ఓ! యువర్ హైనెస్... హౌసీ ...ఓకే... సర్టెన్లీ... ఓకే... ఓకే. ఫోన్ పెట్టేశాడు.) విక్టరీ... వన్స్ ఎగైన్. ( నవ్వాడు. పైప్ పీల్చి పొగ వదిలాడు. ) మై బ్రెయిన్... ఈ బుర్ర... ఐ. ఏ. ఎస్. ... నాట్ ఏన్ ఆర్డినరీ వన్.

కవి: అయ్యా! తమరు జిల్లా కలెక్టర్‌గారా?

మేధావి: ( నవ్వాడు. ) అమాయకుడివి. కలెక్టరింత మంచి పని చేయడు.

కవి: ఆఁ!

మేధావి: చేయడు అనడం కన్నా చేయనివ్వడు అంటే బాగుంటుంది. చేశాడా? ఎట్‌వన్స్ ట్రాన్స్‌ఫర్ అయిపోతాడు. అందుకే మనం వదిలేశాం.

కవి: తమరు కలెక్టర్‌గా ఉన్నారా?

మేధావి: వెలిగించానులే కొన్నేళ్ళు. వేస్ట్. ప్రతి టామ్ అండ్ డిక్ బెదిరించే వాడే. నో ఫ్రీడమ్ ఆర్ హాపీనెస్. నువ్వెవడో మంచివాడిలా ఉన్నావ్. ఐ విల్ సే యూ...

కవి: నే నెప్పుడూ మంచివాడినే నండి.

మేధావి: ఐ నో... ఐ నో... వన్స్— ఒకసారి, కలెక్టర్ చేస్తున్న రోజుల్లో ఒక ప్లాన్ వేశాను. ఒక చిన్న ఏటికి ఆనకట్ట కట్టి కాలువ ద్వారా దగ్గరలో ఉన్న చెరువుకు నీళ్ళు తీసుకెడదా మనుకొన్నాను. ఆ చెరువు నుండి మరో కాలువ ద్వారా ఇంకో చెరువు. అల్లా మూడు చెరువులు. పుష్కలంగా నీటితో ఉంటే వెయ్యి ఎకరాలు పొలం సస్యశ్యామలమై పోతుంది. ఎవర్‌గ్రీన్. సుమారు పది గ్రామాలు స్వర్గంలా మారి పోతాయి.

కవి: ఎంతమంచి ప్లానండి! చేసేశారా?

మేధావి: నో, దట్ ఈజ్ ది ట్రాజెడీ. ఒక ఎమ్. ఎల్. ఎ. గారి పది ఎకరాలు నీళ్ళలో మునిగి పోతాయట. అంతే. నా ఎనర్జీ, నా బ్రైన్ అంతా వేస్ట్.

కవి: ఎంత అన్యాయమండి?

మేధావి: వాడు నన్ను బెదిరిస్తాడా—ట్రాన్స్‌ఫర్ చేయిస్తా నని! నాకు ఒళ్ళు మండింది. 'గెట్ ఔట్— కలెక్టర్ కావాలంటే నువ్వే మళ్ళీ పుట్టాలి పో' అన్నాను.

( కవి చేతులు తట్టాడు. 'త్రీ ఛియర్స్ టు యు, త్రీ ఛియర్స్ టు యు' అన్నాడు. ) అంతే. ప్రతి మూడు నెలలకూ ట్రాన్స్‌ఫర్. వెక్స్‌డ్ విత్ దోజ్ బ్లడీ ట్రాన్స్‌ఫర్స్. బాగా విసిగిపోయాను. రిజైన్ చేసేశాను.

కవి: ఎంత పొరపాటు చేశారండి!

మేధావి: హాయిగా ఉన్నాడు. ఇప్పుడు నాకు జీతం ఐదు వేలు. వెల్ ఫర్నిష్‌డ్ ఫ్రీ క్వార్టర్స్. అన్నిటికంటే హాయి— నో ట్రాన్స్‌ఫర్.

కవి: బదిలీలకు భయపడి పది మందికీ సాయం చేయగల ఉద్యోగం వదిలేశారా?

మేధావి: అంతేకాదు. ఐదు వేలు. ప్రభుత్వం ఇవ్వగలుగుతుందా ఇంత జీతం?



"కొమ్మలో కోయిలా..."

చిత్రం—కె. ఎస్. వి. బాబు (కాకినాడ)

కవి: దేశాభ్యుదయానికి ఉపయోగించాల్సిన మీ బ్రెయిన్‌ను డబ్బు కమ్మేశారా?

మేధావి: ట్రాష్! ఇదంతా నీ భ్రమ.

కవి: మీరు మేధావులు. మేధావులే ఇలా ఆలోచిస్తే ఎక్కడి కక్కడే చెడిపోయిన ఈ యంత్రాన్ని బాగుచేసే దెవరు?

మేధావి: దేవుడు.

కవి: మీరుకూడా దేవుడంటున్నారా? ఈ అన్యాయం, అవినీతి, అరాచకం దేవుడు సృష్టించాడంటారా? సామాన్యుడు చితికి పోతూంటే మేధావిగా మీకే బాధ్యతా లేదా?

మేధావి: నాకా? ( నవ్వాడు. ) అది వాళ్ళ ఫేట్. విధి. తలవ్రాత.

కవి: గాడిద గుడ్డు.

మేధావి: షటప్.

కవి: నా నోరుమూయడం అసాధ్యం. సగటు జీవి చితికి పోవడానికి కారణం వాడి తలవ్రాత అంటున్నావే— మరి మీ ట్రాన్స్‌ఫర్‌కు మీ తలవ్రాత కారణం కాకూడదా?

మేధావి: యూ మాన్!

కవి: ఎస్. ఐ ఏమ్ ఎ మాన్. అందుకే అడుగుతున్నాను! డబ్బు కమ్ముడు పోయారు మీరు. ఆత్మను అమ్ముకొన్నారు. ప్రజల్ని, ప్రభుత్వాన్ని ఎవడో వెధవ కోసం.

మేధావి: డు వాట్ టాక్. ఐ సే— గెటౌట్!

కవి: మీరే కాదు. మీలాంటి మేధావులు చాలామంది అమ్ముడుపోయారు. కొందరు దేశాన్నే వదిలి పోయారు. కొందరు మీలా తయారయ్యారు. ఇంకా కొందరు ఏం జరుగుతున్నా నిమ్మకు నీరెత్తి నట్టున్నారు.

మేధావి: డు నాట్ మేక్ ఎ స్పీచ్, మై డియర్ ఫ్రెండ్! ఇది ఆఫీసు శ్రీ శ్రీ వరాహావతారంగారి ఆఫీసు. మైండిట్!

కవి: ఏ అవతారమయినా నాకు భయం లేదు. మీరు మేధావులు. ప్రజల జీవితాలు చూడండి. ప్రజా సమస్యల్ని అర్థం చేసుకోండి. మీ బుర్రను ఈ దేశాభ్యుదయానికి వినియోగించండి. అమ్ముడు పోవద్దు. మీ చేత నున్న దివిటీతో మీ ఇంట్లోనే కాదు, అందరి ఇళ్ళల్లోను దీపాలు వెలిగించు.

మేధావి: వాటీజ్ దిస్ నాన్సెన్స్! మీరు వెళ్ళచ్చు.

కవి: నేను వెళ్ళను.

మేధావి: మా ప్యూన్ టైమ్ వేస్ట్. చేయకండి.

కవి: ఇక నాటకంకూడా వేస్ట్ చేయను. ( చంపేవాడిలా మీదికి పోయాడు. )

మేధావి: వాట్!

కవి: మేధావీ! దివిటీ దాచేసి ఇంకొంచెం చీకటినే కుమ్మ స్తున్న నిన్ను చంపుతాను. ఆత్మ నమ్మేసి అవతారాలకు దాస్యం చేస్తున్న మేధావీ! నిన్ను చంపుతాను.

( ప్రేక్షకుల్లోనుండి ఒక మనిషి పరుగుతో రంగం మీదికి వచ్చాడు. కవిని పట్టుకొన్నాడు. )

మనిషి: కవిగారూ! ఏమి టీ పూనకం?

మేధావి: ఐ విల్ సీ యువర్ ఎండ్ ( వెళ్ళాడు. )

కవి: పూనకం కాదు, బాధ. గుండెల్ని కోస్తున్న బాధ.

మనిషి: అందర్నీ నువ్వు చంపగలవా?

కవి: చంపలేను. చంపలేను. ఎవర్నీ చంపలేను.

మనిషి: మరి ఇదేమిటి?

కవి: చంపడం కవి ధర్మం కాదు. కవి సృష్టికర్త. ప్రాణాలు పోయడం, పువ్వుల్ని పూయించటం నా పని. నాశనం చేయడం కాదు.

మనిషి: మీ ఆవేశం చూస్తే అనుమానం కలుగుతూంది.

కవి: అర్థం చేసుకోలేని వాళ్ళు అనుమానిస్తారు. నా ధ్యేయం మానవత. నా ఆయుధం మంచి. మనిషిని మనిషిగా బతికేలా చేయడం నా కర్తవ్యం.

మనిషి: అలాంటి మాటలు చెప్పకు. నాలో చచ్చిన వాణ్ణి లేపకు.

కవి: నువ్వెవరు?

మనిషి: నేను. నేనెవర్ని? ఈ ప్రేక్షకులడుగు.

కవి: ప్రేక్షకుల్నా? ఆశ్చర్యం. ప్రేక్షకులారా! ఈయన ఎవరు?

ఒక ప్రేక్షకుడు: ఎవర్రా ఈ శాల్తీ?

ఇంకో ప్రే: ఎక్కడా చూడలేదే?

మరో ప్రే: గుర్తుకొచ్చాడ్రా. భారత్ టాకీస్ దగ్గర మూసుంటల్లమ్ముతుంటాడురా.

ఒక ప్రే: ఈ ముసలాణ్ణి ఎవడు రానిచ్చాడ్రా లోపలికి?

మనిషి: విన్నారా? మనిషి. భారత్ టాకీసు దగ్గర మూసుంటల్లమ్ముకొంటున్నాడు మనిషి. (పెద్దగా నవ్వేశాడు. ఆ నవ్వులో ధగు తెర) కాని కాని. . . ఈ ప్రేక్షకులే ఒకనాడు నాకు నీరాజనాలు పట్టారు. ఓహో అన్నారు. ముక్కు మీద వేలేసుకున్నారు. నేను ఏడిస్తే ఏడ్చారు. నవ్వితే నవ్వారు. రాఘవ మళ్ళీ పుట్టాడురా అన్నారు.

కవి: కళాకారుడివా?

మనిషి: ఒకనాడు. ఇప్పుడు కాదు.

కవి: జీవితం కళకే అంకితం చేశావా?

మనిషి: అవును. ఇల్లు, ఇల్లాలు అన్నీ మరిచిపోయాను. కళే జీవితంగా బతికాను. ఎందరో నటుల్ని తయారు చేశాను. రచయితలకు వెలుగు చూపాను. ఈ ఊర్లో కళంటే నేనుగా, నేనంటే కళగా బతికాను.

(ప్రేక్షకుల్లో నుండి ఎవరో 'అబద్ధం అబద్ధం' అని అరిచారు.)

కవి: ఎవరా అబద్ధం? కాస్త పైకి రండి. నిజం చెప్పండి.

(అబద్ధం పైకి వచ్చాడు. పొట్టిగా ఉన్నాడు. అష్టవంకరలో ఉన్నాడు. క్రిందికే చూసి మాట్లాడుతాడు.)

అబద్ధం: ఈ ఊరో కళాకారుడిని నేను. కళను ఉద్ధరించింది నేను.

మనిషి: నువ్వింకా మోసం చేస్తున్నావా?

కవి: మనిషీ! మాట్లాడకు. అబద్ధంగారూ! మీరు నటించిన పాత్రలేమిటో. . .

అబద్ధం: రంగు పూసుకునే జాతి కాదు నాది.

కవి: దర్శకులా?

అబద్ధం: నాకు టైం లేదు.

మనిషి: నటులను మింగిన నటకాసుర చక్రవర్తి.

అబద్ధం: నన్ను నటుడు కాదని ఈ ఊర్లో ఎవరనగలరు?

కవి: వేషం కట్టలేదు. దర్శకత్వం చేపట్టలేదు. మీరు కళను ఉద్ధరించారా?

అబద్ధం: అదే నాటకం. అదే నటన. అదే కోర్ణరణ. నేను కుర్చీ పట్టాను.

# వర్తమాన నర్తనశాల

## డాక్టర్ దాశరథి

కోయిల తెక్కల మీద యెక్కి
'కో' అంటూ వచ్చింది ఉగాది;
ఈ అందాల ఉగాది నాది
నా ఒక్కడికే కాదు—మీకే!

నేను మీతోపాటు
స్వామిత్వం చూస్తున్నాను నేను
ఒగరు మామిడి చిగురులోను
మాధుర్యం భావిస్తున్నాను నేను

ఈ నిరాశామయ లోకంలో
ఆశామృతం చిలకడానికి,
జడీభవించిన హృదయాలలో
చైతన్యం ఒలకడానికి,
దేవతలా వచ్చింది ఉగాది;
జీవిత వల్లరికి ఆమెయే ప్రోది

ఈ ఆమ్ర తరు శాఖాగ్రం నుంచి
ఎంత మధురమైన పిలుపు!
ఓడిపోతున్న మానవుడికి
నేడు యావృద్ధికమైన గెలుపు

నాకు ముకుళాల మీద, వకుళాల మీద
నవ నందన సుందర మందారాల మీద
వర్తమాన, కళామయ నర్తనశాల మీద
భవిష్యద్భాగ్యోదయ దినాల మీద
అంతులేని విశ్వాసం ఉంది
అందుకే నేను ఆశతో జీవిస్తాంది. *

మనిషి: కళాసంస్థకు ప్రెసిడెంట్—

కవి: అబ్బో!

అబద్ధం: అకాడమీ మెంబర్ను.

మనిషి: వెన్నుపోటు పొడిచిన కళాద్రోహి.

అబద్ధం: అన్నీ చేతగాని మాటలు. ఇదిగో, కవీ! కళాసేవ చేయాలంటే నాటకాలు వేయాల్సిన అవసరం లేదు. ఈ పిచ్చివాణ్ణి చూడు. తెరలు కట్టాడు. తెరలు తీశాడు. రంగు పూసుకున్నాడు. పాడాడు. ఆడాడు. చివరికి ఆరిపోయాడు.

కవి: మరి మీరో?

అబద్ధం: పదవి సంపాదించాను. పెద్దవాళ్ళ ప్రాపకం సంపాదించాను. కళమీద ఉపన్యాసాలిచ్చాను. పలుకుబడి, పైసలు అన్నీ వచ్చాయి. కళాసేవకుడెవరంటే ఈ ఊళ్ళో ఎవరైనా నాపేరు చెప్పాల్సిందే. నన్ను కన్సల్ట్ చేయాల్సిందే.

మరో ప్రే: అవున్సార్. అయన కా. మ. నాటక ప్రెసిడెంట్ గారండి. వారెప్పుడూ 'దశావతారా'ల నాటకమే ఆడతారండి. నేనుకూడా వేషం వేశానండి. శిశుపాలుడి వేషం.

కవి: వెరీ గుడ్. మీ లోక చందాను కూడ తెచ్చుకొన్నారన్నమాట. మంచిది. మరి కా. మ. నాటక సమాజమేనా? ఇంకా ఈ ఊళ్ళో ఫుల్‌స్టాప్ నాటకసమాజం కూడా ఉందా?

అబద్ధం: కవిగారూ! హేళన చేస్తున్నారా?

కవి: నో, నో, మిమ్మల్నే కన్సల్ట్ చేస్తాను. డియర్ అబద్ధంగారూ! మీరు రంగు పూసుకోలేదు. నాటకాలు ఆడించలేదు. కనీసం చూశారా?

అబద్ధం: ఏదో టైమ్ దొరికితే...

కవి: నిజమే. సేవ చేసే వారు టైమ్ వేస్ట్ చేయలేరు. మీ సేవఅపారం. మీరు సిసలయిన కళాసేవకులు—అవునా?

అబద్ధం: కాదనమంటారా?

మనిషి: (నవ్వాడు.)

కవి: అనకండి. మీకు నా జోహార్లు. మరి ఇతనునటుడు.

అబద్ధం: అతడి ఖర్మ.

మనిషి: ఖర్మ కాదు. అది నాకు వరం.

కవి: కళాకారుడా! మరిచిపోకు. అతడి పేరు అబద్ధం. మరి అబద్ధంగారూ! అతడు గాయకుడు. ఒప్పుకొంటారా?

అబద్ధం: ఒప్పుకోను. అతడు చేతకాని వాడు.

కవి: నిజం. కళాకారుడెప్పుడూ చేతకాని వాడే. అందుకే అడ్రెసు లేకుండా పోయాడు. అబద్ధంగారూ! ఇతణ్ణి మనమేం చేయాలి?

అబద్ధం: తన్ని తరిమేయాలి.

కవి: తరిమితే మళ్ళీ రాడని గారంటీ ఏమిటి? కాస్త ఆ తలే తీసేస్తే. . .

మనిషి: కవిగారూ!

కవి: అవును. కళాకారుడు బతకకూడదు. కళతో కార్లు కొనాలి కాని, మూసుంటలమ్ముకో గూడదు. ఈ వ్యవస్థలో నీకు చోటు లేదు. నువ్వు చావడమే మంచిది. అబద్ధాల మధ్య నువ్వు బతకకూడదు.

(చంపడానికి ముందు కెళ్ళాడు. అబద్ధం నవ్వుతున్నాడు.)

మరో ప్రే: ఇది అన్యాయం. అన్యాయం.

కవి: ఇదే న్యాయం, ఇదే న్యాయం.

మనిషి: చంపండి, కవిగారూ! సంతోషంగా మీ చేతుల్లో చస్తాను. మీరన్నది నిజం. సిసలయిన కళాకారుడికి సమాధే శరణ్యం. సమాధే శరణ్యం.

(ఇంతలో "తప్పుకోండి. తప్పుకోండి. వరాహావతారంగారు వస్తున్నారు. వస్తున్నారు" అంటూ కార్యదర్శి కంగారుగా వచ్చాడు. అబద్ధం "వస్తున్నారా? వస్తున్నారా?" అంటూ తెర లోపలికి వెళ్ళాడు.)

కార్యదర్శి: ఈ కవిగారింకా ఇక్కడే ఉన్నారా! అదేం పోజండి? భయమేస్తుంది. మీరెవరు?

మనిషి: మరిచిపోయారా? రెండేళ్ళ క్రితం ఈ స్టేజీ మీదనే నా చేత నాటకం వేయించారు.

కార్యదర్శి: ఓ! కళాకారులా? కవి, కళాకారుడు. బాగుంది, అయ్యా, మీరిద్దరూ కొంత సేపు ఆడియన్సులో కూర్చోండి. వరాహావతారం గారు వచ్చేశారు. మీటింగు మొదలు పెడదాం.

కవి: మేము వెళ్ళం.

కార్యదర్శి: నమస్కారం. నా మాట వినండి.

కవి: నా పాత్రలే నా మాట వినడం లేదు. నీ మాట

కూడా నేను వినను.

కార్యదర్శి: వచ్చేది వరాహావతారంగారండి.

కవి: రానివ్వండి. ఆ అవతారాన్నే అడుగుతాను.

మనిషి: కవిగారూ! వచ్చెడివాడు. . .

కవి: వరాహం. . . ( కవి మాట పూర్తి కాలేదు. వరాహావతారం వచ్చాడు. )

వరాహావతారం: ఎవ డా జంతువు? ( కార్యదర్శి ఆయోమయంగా లోపలి కెళ్ళాడు. )

కవి: ఇదిగో, ఇప్పుడే అడుగు పెట్టింది.

వరాహా: ఎవ్రడా రాస్కెల్?

కవి: ఏమిట్రా కూశావు?

వరాహా: ( షాక్ ) ఆయ్... నన్ను ఈ వరాహావతారాన్ని ఎదిరించడమే... ఎక్కడ? అబద్ధం! కార్యదర్శీ! ( అరిచాడు. ఇద్దరూ కంగారుగా వచ్చారు. )

కార్యదర్శి: పిలిచారా, సార్?

అబద్ధం: అయ్యగారేదో. . .

వరాహా: డామిట్! మాటకు మాట అంటాడా? ఎంత ధైర్యం! వీళ్ళెవరు? ఎక్కడివీ కొత్త పక్షులు?

కార్యదర్శి: క్షమించాలి, సార్. వీరు ఈ ఊరొచ్చిన కొత్త కవిగారు.

వరాహా: కవా? కవి కింత ధైర్యమా? కనకాభిషేకాలూ, గండపెండేరాలూ, కట్నాలూ, కానుకలూ ఎవ డబ్బ సొత్తను కొన్నాడు? నే నెవరో తెలిసినట్టు లేదు కుర్రాడికి. పంచ రత్నాలు రాసేయ మను. పట్టు వస్త్రాలు పట్టు కెళ్ళమను. అవాకులూ చవాకులూ వాగితే ఒళ్ళు మిగలదను.

అబద్ధం: క్షమించాలి. ఈయనగారు. . .

మనిషి: వీరు పరిచయం చేయనక్కర లేదు. నాకు వారు తెలుసు.

వరాహా: ఎక్కడో చూశాను. . .

మనిషి: వీరొకసారి నన్ను సన్మానిస్తూ. . .

వరాహా: అవునవును. నువ్వు నటుడివి. మాకు గుర్తున్నది. నువ్వు మహా నటుడివి. నటరత్నాలూ, నట సమ్రాట్టులూ నీ ముందు బలాదూర్. నీకు నేనొక మంచి టైటిల్ ఇస్తాను. అవును, నీ కప్పుడేదో ఇచ్చాను కదూ? నువ్వు మా ఊర్లో పుట్టడం మా అదృష్టం. ఛ! మన ఊరేమిటి? ఆంధ్రదేశం చేసుకొన్న అదృష్టం. ఛీ! ఆంధ్ర దేశమేం ఖర్మ? భారతదేశానికే అదృష్టం. నీ వంటి మహానటుడు మట్టిలో మాణిక్యం, మనుషుల్లో దేవుడు, మొనగాళ్ళకు మొనగాడు, మంచివాళ్ళకు మంచివాడు, ఇంటికి దీపం, ఒంటికి అందం. ఇంటి కొకడు పుట్టాలి. దేశం నిండా నటులే ఉండాలి. ( ఈ మాటలు అబద్ధానికి మిరపకాయలు తిన్నట్టుగా ఉన్నాయి.

కవి: ఉన్నారండి. నేడు రాజ్యం చేస్తున్న ప్రతి వాడూ నటుడే.

వరాహా: డామిట్! నాకు అడ్డు రాకు. అవును, గుర్తొచ్చింది. నీ కిచ్చిన బిరుదు నటబకాసుర. ( ప్రేక్షకుల్లో నవ్వులు. అబద్ధం నకిలించాడు.)

కవి: హత్య. హత్య. ఒక మహా నటుడి హత్య. ఆ నాడే జరిగిందన్న మాట.

అబద్ధం: అరవకయ్యా. అయ్యగారు ఆలోచించే ఇచ్చారు ఈ బిరుదు.

రాహా: డామిట్! నా దంతా కొత్త రకం ఆలోచన. తినడంలో బకాసురు డెంత గొప్పవాడో, నటించడంలో ఇతడూ అంత గొప్పవాడే.

కార్యదర్శి: ( ఏం తోచలేదు.) సార్! మన ప్రోగ్రామ్ ప్రారంభిద్దాం, సార్.

వరాహా: డామిట్! మరిచాను. ఏడీ మా సెక్రటరీ? ( జేబులు వెదికాడు. ఒక కాగితం దొరుకుతుంది.) ఆఁ దొరికింది. సోదర సోదరీమణులారా! ( కాగితం ఒకసారి చూచి ) రోగాలు. చాలా మంచివి. ఎంతో మంచివి. ప్రతి ఒక్కరి ఇంట్లోనూ ఇవి ఉండాలి. వీటిని అభివృద్ధి చేయాలి. వీటి అభివృద్ధి కోసం కార్పొరేషన్ పెట్టాలి. ఎలా అభివృద్ధి చేయాలో సలహా లివ్వడానికి ఉచ్ఛస్థాయిలో ఒక సంఘాన్ని వేయాలి. రోగాలు లేని దేశం దేశం కాదు. రోగాలు లేని ప్రజలు ప్రజలు కారు. విదేశాలలోకూడా బహుళ ప్రచారం జరగాలి. దీని వలన మనకు ఎక్కువ విదేశీ మారకం లభిస్తుంది. మన పెద్దలు, వాళ్ళ వాళ్ళ పెద్దలు, ఎందరో పెద్దలు ప్రచారం చేసిన రోగాలు. . . ( కార్యదర్శికి ముళ్ళ మీదున్నట్టుంది. మాటి మాటికి పైకి చూచి దండాలు పెట్టుకుంటున్నాడు. అబద్ధం ఆనందిస్తున్నాడు. )

ఒక ప్రే: రోగాలు కావండి. అవి రత్నాలు. . .

వరాహా: ఏమయినా సరే. వాటి అభివృద్ధే మా లక్ష్యం. మన దేశంలో . . .

కవి: ( అరిచాడు ) ఆపు, ఆపు నీ ప్రసంగం.

వరాహా: ఇది ప్రవాహం. డామిట్! ( ప్రేక్షకుల కరతాళ ధ్వనులు ) చూశావా కవీ! మన ఉపన్యాసం. ప్రేక్షకులు ముగ్ధులై, ఒళ్ళు మరిచి చేతులు కొట్టేస్తున్నారు.

కవి: వాళ్ళు గొర్రెలు. ఏం వాగినా చేతులు కొట్టేస్తారు. కాని, నేను గొర్రెను కాను. నేను ఈ అన్యాయం సహించలేను.

వరాహా: అన్యాయం. అర్థంలేని మాట. ఆఫ్టర్ ఆల్ నువ్వేం చేయగలవు?

కవి: నేను నిన్ను చంపుతాను. ( అబద్ధం, కార్యదర్శి, మనిషి కంగారు పడ్డారు. వరాహావతారం ఫక్కున నవ్వేశాడు. )

కార్యదర్శి: కవిగారూ!

కవి: నేను ఈ పాత్రను చూడలేను. ఈ అన్యాయం భరించలేను. ఈ వరాహావతారాన్ని చంపుతాను.

మనిషి: కవిగారూ! శాంతించండి. అస లిదేమిటో కళ్ళు తెరిచి చూడండి.

అబద్ధం: అయ్యగారినే బెదిరిస్తావురా, కుర్ర వెధవా! అయ్యగారూ! వీడు మిమ్మల్ని బెదిరించడమా?

వరాహా: అవును. ఆఫ్టర్ఆల్ కవి. నల్లిని నలిపే టైమ్ కూడా పట్టదు. నన్ను చంపుతానంటావా? నే నెవరనుకున్నావు? చూడు. గండా! మేధావీ! అవతారం! అబద్ధం! అందరూ రండి. ( టేబిల్ మీద నిలబడ్డాడు వరాహావతారం. అందరూ వచ్చారు. టేబిల్‌కు నాలుగు మూలలూ నలుగురు నిలబడ్డారు. ) నేను సర్వాత్మను. సర్వాంతర్యామిని. నాకు జనన మరణాలు లేవు. ఈ ధరణీచక్రం నా చుట్టూ తిరుగుతుంది. తిరగండి. ( నలుగురూ టేబిల్ చుట్టూ తిరుగుతున్నారు. ) సర్వ జీవరాసులూ నా గుప్పెట్లో ఉన్నాయి. ఆగండి. ( ఆగారు. )



వీ కెంత కావాలి? లక్ష. . . రెండు లక్షలు. . . మూడు లక్షలు... కాదు, అయిదు లక్షలు. ( నలుగురూ తల లాడించారు ఆనందంగా. జేబునుండి చెక్‌బుక్ తీసి నలుగురికీ నాలుగు చెక్కులు సంతకం చేసి ఇచ్చాడు. ) ఇది నా ఆయుధం. కృష్ణభగవానుని సుదర్శన చక్రం కూడా దీనికి సలాం చెయ్యాల్సిందే. హిరణ్యాక్షుడు భూమిపై ఉన్న సంపదనంతా దోచి సముద్రంలో దాచాడు. వాణ్ణో హతమార్చి దోచినవాడిని నేను. ఈ ప్రపంచం నాది. ఈ

## కొత్త పుస్తకాలు

'కొత్త పుస్తకాలు' శీర్షిక కింద సమీక్ష కొరకు పుస్తకాలు పంపేవారు ఒక్కొక్క పుస్తకానికి రెండు ప్రతులు చొప్పున ఈ దిగువ చిరునామాకు పంపాలి :

ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించడం జరగదు.

ఎడిటర్
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్
మద్రాసు-2